సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
మంగళవారం | 08 అక్టోబరు 2024 పేజీలు 8

# జిల్లా అభివృద్ధికి సమన్వయంతో పని చేయాలి

- ఐదేళ్ల అభివృద్ధి లక్ష్యాలతో స్వర్ణాంధ్ర 2047 డాక్యుమెంట్ రూపకల్పన
- ఓర్వకల్లు ఇండస్ట్రీయల్ హబ్ జిల్లా గ్రోత్ ఇంజన్
- రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ.భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** జిల్లా అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం తో కలిసి పనిచేయాలని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో స్వర్ణాంధ్ర 2047 ఐదేళ్ల అభివృద్ధి లక్ష్యాలతో డాక్యుమెంట్ రూపకల్పన మిగతా 2లో



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి టీజీ. భరత్

## వివాదాలకు కేరాఫ్

# నంద్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం



నంద్యాల సబ్ రిజిస్ట్రార్ -2 చంద్రమౌళి

- సబ్ రిజిస్ట్రార్స్ వర్సెస్ స్టాంప్ రైటర్స్
- రెండుగా చీలిన స్టాంప్ రైటర్లు
- అయినవారికి ఆకుల్లో..కానీవారికి కంచాల్లో
- పత్రికల్లో వార్తాకథనాల పై ఉన్నతాధికారులు సీరియస్
- నంద్యాల సబ్ రిజిస్ట్రార్‌కు డిఐజి పిలుపు
- ప్రారంభోత్సవ బ్యానర్ల పై మంత్రి ఆగ్రహం



నంద్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం మరో వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. కార్యాలయం కేంద్రంగా ఎన్నో ఏళ్ళుగా స్టాంప్ రైటర్లుగా పని చేస్తున్న వారు రెండు వర్గాలుగా చీలిపోయారు. సాధారణ బదిలీలపై నంద్యాల సబ్ రిజిస్ట్రార్లు విధుల్లో చేరినప్పటి నుంచి పత్రికల్లో వార్తా కథనాలపై ఉన్నతాధికారులు సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది.ప్రతి రోజు వార్తా పత్రికల్లో కథనాలు వస్తుండటంతో తాజాగా నాల్గవసారినంద్యాల సబ్ రిజిస్ట్రార్ -1 సత్తార్‌ను డిఐజి మిగతా 2లో

- స్కందమాతగా భ్రమరాంబాదేవి
- శ్రీశైలంలో శోభాయమానంగా దసరా ఉత్సవాలు
- నేడు కాత్యాయని అలంకారంలో అమ్మవారు,స్వామివారికి హంస వాహన సేవ

**శ్రీశైలం,మేజర్ న్యూస్ :**శివ నామస్మరణతో శ్రీశైలక్షేత్రం మార్మోగితోంది.ఓంకార నాదాలు,డమరుక ధ్వనులు, సాంస్కృతిక కళా రూపాలు,కోలాటాలు,మంగళ వాయిద్యాలు,డ్రమ్స్ వాయిదాల మధ్య శ్రీశైలంలో దసరా మహోత్సవాలు అత్యంత వైభవంగా,రమణీయంగా సాగుతున్నాయి.వివిధ రూపాల్లో ఆయా వాహన సేవలపై విహరిస్తున్న మహిమాన్వితమైన శ్రీ స్వామి, అమ్మవార్లను దర్శించుకుని భక్తులు పునీతులు అవుతున్నారు.దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు సోమవారం అమ్మవారు స్కందమాత అలంకారంలో దర్శనమిచ్చారు. నవదుర్గ రూపాల్లో ఐదో రూపమైన ఈదేవి చతురుజేలను కలిగి ఉండి ఒక చేతిలో కుమారస్వామిని మిగతా 2లో

## శేష వాహనంపై

# దేవదేవులు






## రైతులు వ్యవసాయాన్ని

# లాభసాటిగా చేసుకోవాలి

- శనగ విత్తనాలు పంపిణీ చేసిన మంత్రి బి.సి



శనగ విత్తనాలు పంపిణీ చేస్తున్న మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్, న్యూస్:** సోమవారంనాడు బనగానపల్లె పట్టణంలోని వ్యవసాయశాఖ కార్యాలయం నందు ఆ శాఖ అధికారుల ఆధ్వర్యంలో చేపట్టిన శనగ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి హాజరై రైతులకు శనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపడుతున్న విత్తన పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని వ్యవసాయాన్ని లాభసాటిగా చేసుకోవాలని అన్నారు. అర్హులైన రైతులందరికీ నాణ్యమైన శనగవిత్తనాలను మిగతా 2లో

## రాయితీ పై పప్పు శనగ

# విత్తనాలు పంపిణీ



రైతులకు రాయితీ విత్తనాలను పంపిణీ చేస్తున్న మంత్రి ఫరూక్

**నంద్యాల కల్చరల్, మేజర్ న్యూస్ :** నంద్యాల పట్టణంలోని టెక్కె మార్కెట్ యార్డ్‌లో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులతో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా న్యాయశాఖ మంత్రి ఫరూక్ చేతుల మీదుగా రైతులకు రాయితీపై పప్పు శనగ విత్తనాల పంపిణీ జరిగింది. నంద్యాల మండలానికి 186క్వింటాళ్ళ జెజి11 రకం శనగ విత్తనాలు కేటాయించడం జరిగింది. ఈవిత్తనాలను గుంతనాల, మిట్నాల, పుసులూరు, పులిమద్ది, భీమవరం, ఊడుమాల్పురం, మూలసాగరం గ్రామాలకు కేటాయించడం మిగతా 2లో



శ్రీఅన్నపూర్ణదేవి అలంకరణలో అమ్మవారు

## శ్రీ జగజ్జననీ మాతకు

# భక్తుల నీరాజనాలు

- ఐదో రోజు మాతకు భక్తీ శ్రద్ధలతో పూజలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** దేవీ మమ్మల్ని అనుగ్రహించండి.. శరణు..శరణు తల్లీ అంటూ భక్తులు శ్రీజగజ్జననీ మాతకు భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తూ తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. దేవీ శరన్నవరాత్ర ఉత్సవాలలో జగన్మాత వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిస్తూ తన భక్తుల మనోవాంఛలను తీరుస్తున్నది. పట్టణంలోని ఆలయాల్లో అమ్మవారికి నీరాజనాలు మిగతా 6లో

# ఆలయాలకు పోటెత్తిన భక్తజనం



కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులు

**కర్నూలు కల్చులర్, మేజర్‌న్యూస్:** దేవి శరన్నరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం నగరంలోని అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. 5వరోజు అమ్మవారు శ్రీచండీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకుకొని భక్తులు క్యూ లైన్లలో బారులు తీరారు. లోకకంటాకులైన రాక్షసులను మిగతా 2లో

# వివాదాలకు కేరాఫ్ నంద్యాల సబ్ - రిజిస్ట్రార్ కార్యాలయం

(మొదటి పేజీ తరువాయి)

కర్నూలుకు రమ్మని పిలిచినట్లు తెలుస్తోంది. మంగళవారం ఆయన డిఐజిని కలవనున్నట్లు అధికార వర్గాల ద్వారా తెలుస్తోంది. రెండు రోజుల క్రితం కార్పొరేట్ హంగులతో నంద్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన బ్యానర్లపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. ప్రారంభోత్సవ వేడుకల్లో అధికార యంత్రాంగం కన్నా స్టాంప్ రైటర్లు మరియు రియల్ ఎస్టేట్ వ్యాపారులు పెద్ద ఎత్తున హాజరు కావడంపై మంత్రి అధికారులపై అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. నంద్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రైటర్లలో అనుకూలమైన వారికి ఆకుల్లో కానీ వారికి కంచాల్లో అన్న చందంగా వివక్షతను ఎదుర్కొంటున్న నేపథ్యంలో మేజర్‌న్యూస్ అందిస్తున్న కథనం ఇది. నంద్యాల జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయింది. ప్రధానంగా స్టాంప్ రైటర్లు కార్యాలయానికి ఎంతో కీలకంగా ఉంటారు. అలాంటిది స్టాంప్ రైటర్లు రెండు వర్గాలుగా చీలిపోయారు. గత వారం రోజుల నుంచి పత్రికల్లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై వస్తున్న వార్తా కథనాలపై ఉన్నతాధికారులు సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే డిఐజి పలు సార్లు సబ్ రిజిస్ట్రార్ -1ను కర్నూలుకు పిలిపించుకొని అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. తాజాగా నూతన హంగులతో కార్యాలయ ప్రారంభోత్సవంలో మంత్రి ఫరూక్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ప్రధానంగా కార్యాలయం చుట్టు స్టాంప్ రైటర్లతో మంత్రికి ఆహ్వానించడంపై అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. తాజాగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పత్రికల్లో వస్తున్న వార్తా కథనాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. సోమవారం ఆ శాఖ డిఆర్‌ను కార్యాలయానికి పిలిపించుకొని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సాగుతున్న వివాదాలపై నివేదిక సమర్పించాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. అలాగే డిఐజి కళ్యాణి డిఆర్ మరియు సబ్ రిజిస్ట్రార్-1ను కర్నూలుకు రమ్మని ఆదేశించినట్లు తెలుస్తోంది. మంగళవారం డిఐజిని కలిసే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాల ద్వారా తెలుస్తోంది. గత వారం రోజుల నుంచి సబ్ రిజిస్ట్రార్లకు, కొందరు స్టాంప్ రైటర్లకు మధ్య తీవ్ర వాగ్వివాదాలు చోటు చేసుకున్నట్లు తెలిసింది. ఒక సమయంలో ఇష్టం ఉంటే కార్యాలయానికి వస్తామని, తమ రిజిస్ట్రేషన్లు చేయమని చెబితే రామని ఒక సబ్ రిజిస్ట్రార్‌తో కొందరు స్టాంప్ రైటర్లు అన్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. తాజాగా బదిలీపై వచ్చిన సబ్ రిజిస్ట్రార్ ఒకరు సెలవుపై వెళ్లేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఒక వైపు ఉన్నతాధికారుల ఆగ్రహం, మరో వైపు స్టాంప్ రైటర్ల చీలికతో కార్యాలయ ఉద్యోగులు ఎప్పుడు ఏ ముప్పు ముంచుకొస్తుందోనని ఆందోళన మధ్య విధులు నిర్వహిస్తున్నట్లు పేరు చెప్పేందుకు ఇష్టపడని ఒక ఉద్యోగి మేజర్ న్యూస్‌తో వాపోయారు. మొత్తం మీద సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ ప్రక్షాళన వైపే ఉన్నతాధికారులు దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.

# రాయితీపై పప్పు శనగ విత్తనాలు పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)



మాట్లాడుతున్న మంత్రి ఎన్ఎండి ఫరూక్

జరిగింది. ఈవిత్తనం పూర్తి ధర క్వింటాల్‌కు రూ.9,400లు కాగా 25శాతం సబ్సిడీ రూ.2350 పోను రూ.7,050 రైతు వాటాగా చెల్లించాలి, రైతు వాటాగా ఒక్క 20కేజీల బస్తాకు రూ.1410లు చెల్లించాలి. ఎకరాకు రెండు బస్తాలు చొప్పున 5ఎకరాలకు 10బస్తాలు వరకు ఒక్కో రైతుకు ఇవ్వడం జరుగుతుంది. సమీప రైతు సేవా కేంద్రంను సందర్శించి రిజిస్ట్రేషన్లు చేయించుకుని శనగ విత్తనాలు పొందాలని తెలిపారు. ఈసందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ వ్యవసాయమే మన రాష్ట్రానికి ముఖ్యమైన జీడిపి వనరు అని రైతు బాగుంటే అందరూ బాగుంటారని రైతులతో, వ్యవసాయ అధికారులతో త్వరలో సమావేశం ఏర్పాటు చేసి రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు, వ్యక్తిగత యంత్రాలు సబ్సిడీపై ఒక నివేదిక తయారు చేసి అతి త్వరలో సీఎంతో మాట్లాడి అన్ని మంజూరు చేయించి రైతుల అభివృద్ధి కోసం తోడ్పడతామని తెలిపారు. మార్కెట్ యార్డ్ షాపుల విషయంలో రెండు నెలలు టైం అయినా కూడా ఇంతవరకు ఖాళీ చేయలేదని మార్కెట్ యార్డ్ అధికారులు షాపులను తీసుకుని వ్యవసాయానికి సంబంధించిన సలహాలు సూచనలు ఇచ్చే విధంగా కార్యాలయాలను ఓపెన్ చేయాలని తెలిపారు. మార్క్‌ఫెడ్ మెంబర్ తులసిరెడ్డి మాట్లాడుతూ జొన్నల కొనుగోలు కాని యూరియా, డిఏపి ఎరువులు కొరత లేవన్నారు.

# జిల్లా అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)

చేయడం జరుగుతుందని, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ జిల్లా గ్రోత్ ఇంజన్‌గా ఉంటుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో స్వర్ణాంధ్ర 2047 జిల్లా దార్శనిక ప్రణాళిక రూపకల్పనపై ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా, పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి, ఆదోని ఎమ్మెల్యే పార్థసారధివాల్మీకి, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి, మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ప్రణాళిక రూపకల్పనకు ప్రజాప్రతినిధులు, అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలతో గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ గ్రోత్ ఇంజన్ అని, దీని వల్ల గణనీయమైన అభివృద్ధి సాధించనున్నామని తెలిపారు. దాదాపుగా రూ.2,800కోట్లతో ఓర్వకల్లు నోడ్ అభివృద్ధి కానుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా మాట్లాడుతూ జిల్లాలో ఏడాదికి 15శాతం వృద్ధి సాధనే లక్ష్యంగా ప్రణాళికను రూపొందించడం జరుగుతుందన్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.110కోట్లతో రోడ్ల నిర్మాణం జరుగుతుందని వివరించారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి మాట్లాడుతూ కర్నూలు నగరంలోని పాణ్యం నియోజకవర్గానికి సంబంధించిన 16వార్డులలో తాగునీటి సమస్య పరిష్కారానికి గోరుకల్లు రిజర్వాయర్ నుంచి నీరు తీసుకరావాలని ఆమె కోరారు. అలాగే పార్కులు చాలా వరకు అన్యాక్రాంతమవుతున్నాయని, వాటిపై అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు. కర్నూలు నుంచి వైజాగ్ వరకు విజయవాడ, గుంటూరు మీదుగా ఎక్స్‌ప్రెస్ ట్రైన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ఓర్వకల్లు ఎయిర్‌పోర్ట్ నుంచి విజయవాడకు ఫ్లైట్ నైట్ ల్యాండింగ్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి వాల్మీకి మాట్లాడుతూ ఆదోని ప్రాంతంలో ఉన్న ఉమెన్ అండ్ చైల్డ్ ఆసుపత్రిలో ప్రతి నెలా సుమారు 450ప్రసవాలు జరుగుతున్నాయని, అదనంగా 10మంది నర్సింగ్ సిబ్బంది నియమించాలని కోరారు. ఆదోనిలో కొన్ని ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ కింద రోగుల నుంచి డబ్బులు వసూళ్లు చేస్తున్నారని, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీజయనాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఆర్డీఎస్ రైట్ కెనాల్‌కు సీఎం చంద్రబాబు నాయుడు హయాంలో రూ.2వేల కోట్లు మంజూరు చేసి టెండర్ పిలిచారని, అయితే గత ప్రభుత్వం రివర్స్ టెండరింగ్‌లో మూలన వేశారని పేర్కొన్నారు. ఎమ్మిగనూరు ప్రాంతానికి సాగు, తాగునీరు అందించేందుకు ఆర్డీఎస్ రైట్ కెనాల్ నిర్మాణం, గాజులదిన్నె అభివృద్ధి, వాటర్‌గ్రిడ్‌లను ఏర్పాటు చేయాలని కోరారు. ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి మాట్లాడుతూ వేదవతి ప్రాజెక్టును పూర్తి చేయాలని, ఎబీసీ కెనాల్ నుంచి నీరు రావడం లేదని పేర్కొన్నారు. హంద్రీనీవా నుంచి ప్రత్యేకంగా తూమును ఏర్పాటు పచేయాలని కోరారు. మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి మాట్లాడుతూ గురురాఘవేంద్ర ప్రాజెక్టు మోటార్లు చెడిపోయాయని, వాటికి మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో సీపీఓ హిమప్రభాకర్‌రాజు, డీఆర్‌ఓ చిరంజీవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆలయాలకు పోటెత్తిన భక్తజనం

(మొదటి పేజీ తరువాయి)

సంహరించడానికి అమ్మవారు ధరించిన అవతారామే శ్రీ చండీదేవి అవతారమని పూజారులు భక్తులకు వివరించారు. అమ్మవారిని ఎర్రపూలతో, ఎర్రని చీరతో అలంకరించారు. చింతపండు పులిహోర, రవ్వకేసరిని అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. అమ్మవారి ఆలయాలు విద్యుత్ దీపాల అలంకరణతో సుందరంగా కనిపించాయి. అమ్మవారికి మహిళా భక్తులకు కుంకుమార్చనలు నిర్వహించారు.





విద్యుత్ దీపాల అలంకరణలో ఆలయం

ఆర్.ఒ.సి.నెం:315/ 2015/ఎ1

పురపాలక సంఘము, నంద్యాల
తేది:05.10.2024.
వేలము

## ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా 2024 - 2025 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించిన నంద్యాల పురపాలక సంఘము అధీనమందు గల డైలీ కూరగాయల మార్కెట్ గేట్స్ తేది : 17-10-2024న ఉదయం : 11.00 గం॥లకు పురపాలక సంఘ కార్యాలయం నందు బహిరంగ వేలం పాటలు నిర్వహించబడునని తెలియజేయడమైనది.

సదరు వేలం పాటల యందు పాల్గొనదలచిన వారు వివరముల కొరకు కార్యాలయం పనివేయు వేళల యందు రెవెన్యూ విభాగము నందు గల ఎ1 గుమస్తా గారిని సంప్రదించవలసినదిగాను మరియు పాటకు 3 రోజుల ముందుగా సాల్వెన్సీ సర్టిఫికెట్లు మరియు ఇతరములను కార్యాలయం నందు దాఖలు పరచవలసినదిగా కోరడమైనది.

క మీషనరు
నంద్యాల పురపాలక సంఘము

# శేష వాహనంపై దేవదేవులు

(మొదటి పేజీ తరువాయి)



పట్టుకొనిఉండి,మిగిలినచేతుల్లో పద్మాలను, అభయముద్రలను ధరించి ఉంటుంది. ఈమె ఒడిలో బాలుడి రూపంలో కుమారస్వామి కూర్చొని ఉంటాడు.స్కంద దేవుని జనని కావటం వలన ఈ దుర్గా స్వరూపం స్కంద మాతగా ప్రసిద్ధి చెందింది. ఈ దేవిని ఉపాసించడం వలన స్కందదేవుని కూడా ఉపాసన చేసిన ఫలితం లభిస్తుంది. ఈ దేవిని ఆరాధించడం వలన సకల కోరికలు నెర



వేరటమేకాకుండా శాంతి,సౌఖ్యాలు లభిస్తాయని భక్తుల విశ్వాసం. ఉత్సవాల్లో భాగంగా భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామిని శేషవాహనంపై అధిష్టింప చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఉత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఉదయం రోజువారిఉత్సవ క్రతువులో భాగంగా శ్రీస్వామి అమ్మవార్లకు నిత్య పూజలు, హోమాలు, అభిషేకాలు నిర్వహించారు.దసరా ఉత్సవాల్లో భాగంగా కుమారి పూజను కూడా సాంప్రదాయ బద్ధంగా జరిపించారు. దసరా ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవారు కాత్యాయని అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వగా హంసవాహనంపై ఆదిదంపతులు విహరిస్తారు. ఈ



కార్యక్రమంలో ఆలయఈవోడి.పెద్దిరాజు, అదికారులు, ఉభయ దేవాలయాల ప్రధానార్చకులు, వేద పండితులు,ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రైతులు వ్యవసాయాన్ని లాభసాటిగా చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

పంపిణీ చేయడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. నేడు వర్షాలు ఆశాజనకంగా పడుతున్నాయని నాణ్యమైన విత్తనాలు వాడి రైతులు మంచి రాబడిని సాధించాలని ఆయన రైతులకు సూచించారు. అలాగే కార్యాలయ ఆవరణం అపరిశుభ్రంగా ఉండటంతో మండల వ్యవసాయ అధికారిపై అసహనాన్ని వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సుధాకర్, కోవెలకుంట్ల ఎం.ఎ.ఒ నిరంజన్, సంజామల ఎ.ఒ సుధాకర్ రెడ్డి, బనగానపల్లె సుబ్బారెడ్డి, మిత్ర వ్యవసాయ శాఖ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# ఒకవ్యక్తి ఎన్ని దుకాణాలకైనా దరఖాస్తు చేసుకోవచ్చు

– దేశంలోని మద్యం విధానంలో మంచి పాలసీ

– ఎక్సైజ్ సీఐ రామాంజనేయులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎక్సైజ్ సీఐ రామాంజనేయులు

**జూపాడుబంగ్లా్ల, మేజర్‌న్యూస్:** నందికొట్కూరు పరిధిలో ఉన్న మద్యం దుకాణాలకు ఒక వ్యక్తి ఎన్ని దుకాణాలకైనా దరఖాస్తు చేసుకోవచ్చని నందికొట్కూరు ఎక్సైజ్ సీఐ రామాంజనేయులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతన మద్య పాలసీ తీసుకువచ్చిందని దీనికి ఎవరైనా నిర భ్యంతరంగా దరఖాస్తు చేసుకోవచ్చని నందికొట్కూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నందికొట్కూరు, జూపాడుబంగ్లా, మిడ్తూరు, పగిడ్యాల మండ లాలలో మొత్తం 10 మద్యం దుకాణాలు ఉన్నాయని వీటికి 2024-26 లీజు సంవత్సరానికి గాను దరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతుందని ఒక వ్యక్తి ఎన్ని అప్లికేషన్‌లు అయినా ఒకే దుకాణానికి ఎన్ని అప్లికేషన్‌లు అయినా దరఖాస్తు చేసుకోవచ్చని ఒక వ్యక్తి ఎన్ని లైసెన్స్‌లు పొందవచ్చని ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం ఈ పాలసీని తీసుకురావడం జరిగిందని ఆయన అన్నారు. నందికొట్కూరు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నందికొట్కూరు మున్సిపాలిటీ 4, నందికొట్కూరు రూరల్ పరిధిలో 2, మిడ్తూరు మండలంలో 2, జూపాడుబంగ్లాలో 1, పగిడ్యాల మండలంలో 1 మొత్తం 10 దుకాణాలకు దరాఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని పైన పేర్కొన్న అన్ని దుకాణాలకు సంవత్సరానికి రూ. 55లక్షలు లైసెన్స్ ఫీజు ప్రభుత్వం నిర్వహించిందని ఆయన పేర్కొన్నారు. దరఖాస్తులు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చని రూ. 2లక్షలు దరఖాస్తు ఫీజు చలానా లేదా డీడీ ద్వారా ప్రభుత్వ ఖజానా సొమ్ముకు జమచేయాలని ఆయన తెలిపారు. ఈ ప్రక్రియ నందికొట్కూరు ఎక్సైజ్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కౌంటర్‌లో సిబ్బంది సహకరిస్తారని ఎవరి ప్రలోభాలకు లోనుకాకుండా దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. నందికొట్కూరుకు 8, జూపాడుబంగ్లా 7, మిడ్తూరు 2 మొత్తం 17 అప్లికేషన్లు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఏదైనా సందేహాలు ఉంటే ఫోన్‌ః9440902576కు రామాంజనేయులును సంప్రదించవచ్చని తెలిపారు. ఈ సమావేవంలో పాటు జూపాడుబంగ్లా ఎస్ఐ లక్ష్మినారాయణ, ఎక్సైజ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు అర్బన్ ఠాణా.. రాష్ట్రంలోనే ఆదర్శం

★ చంద్రబాబు అన్ని స్టేషన్లను అవినీతి రహితంగా మార్చాలి

★ కోనేరు

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఎమ్మిగనూరు పట్టణ పోలీస్ స్టేషన్ రాష్ట్రంలో ఆదర్శంగా నిలిచిందని మాజీ కౌన్సిలర్ కోనేరు నాగేంద్ర ప్రసాద్ ఓ ప్రకటనలో సోమవారం కితాబు నిచ్చారు. ఎంతో అవినీతిలో కూరుకు పోయిన ఠానాకు అధికారి సరైనవ్యక్తి రావడమే ఇందుకు కారణం అన్నారు. ఇలా ంటి సుదర్శనరెడ్డి లాంటి అధికారులను రాష్ట్రంలోని పోలీస్ స్టేషన్లలో నియమిస్తే అవినీతి రహిత పోలీస్ వ్యవస్థ అందుతుందని చంద్రబాబును కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఒక నాడు కింది స్థాయి సిబ్బంది చేతివాటంతో రౌడిమూకల రాజ్యం నడిచేదని .. నేడు ఎమ్మిగనూరులో ఎలాంటి సమస్యలు లేకుండా ప్రజల జీవన ప్రయాణం సజావుగా సాగుతుందన్నారు. సిఐ చేపడుతున్న చర్యలతో పట్టణంలో అల్లరి మూకల భయం కనుమరుగు అయ్యిందన్నారు. ట్రాఫిక్ సమస్య తీరిందన్నారు. అలాగే మద్యం ప్రియుల ఆటకట్టించి బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిండం లాంటి చర్యలకు ఫుల్‌స్టాప్ పడిందన్నారు. పట్టణ ప్రజలు 10 గంటలకే ప్రశాంతగా నిద్రలోకి జారుకుంటు చింతలేకుండా ఉన్నారంటే అధి కేవలం పట్టణ పోలీస్ అధికారి సుదర్శన రెడ్డి చేపడుతున్న కఠిన చర్యలే ప్రదాన కారణం అని పేర్కొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకత పాటించాలి

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకత పాఇంచాలని నగర పాలక అదనపు కమిషన్ ఆర్‌జివి.కృష్ణ అధికారులను ఆదేశించారు. సోమవారం నగర పాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 19అర్జీలు వచ్చాయి. వాటన్నింటిని త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, ఆరోగ్య అధికారి విశ్వేశ్వరరెడ్డి,ఆర్ఐ జునైద్, ఎంఈ సత్యనారాయణ, టీపీఆర్‌వో వెంటకలక్ష్మి, టిడ్కో అధికారి పెంచలయ్య పాల్గొన్నారు.



వినతులు స్వీకరిస్తున్న దృశ్యం

# టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన బి.సి రాజరెడ్డి



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న బి.సి రాజారెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె పట్టణంలోని మార్కెట్‌యార్డు ఆవరణంలో ఏర్పాటు చేసిన టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను సోమవారంనాడు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. నేటి ఓటమి రేపటి గెలుపుకు నాంది అవుతుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడాకారులను ప్రోత్సాహించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. 140కోట్ల జనాభా ఉన్న భారత దేశంలో ఒలంపిక్స్‌లో బంగారు పతకం సాధించేవాళ్లు లేకపోవడం బాధాకరమన్నారు. ప్రపంచ పటంలో కనిపించని చిన్న దేశాల క్రీడాకారులు సైతం ఒలంపిక్స్‌లో బంగారు పతకాలు సాధిస్తున్నారని ఎంతో కీర్తి ఉన్న భారత దేశంలో క్రీడలు, క్రీడాకారులకు సరైన ప్రోత్సాహం ఉండకపోవడం వల్లనే ఈ దుస్థితి దాపరిచిందన్నారు. ప్రస్తుతం గ్రామీణ క్రీడలు సైతం పూర్తిగా కనుమరుగైపోవడం ఆందోళనకు గురి చేస్తోందన్నారు. ప్రవేటు పాఠశాలల్లో నిర్భంధ విద్య తప్ప విద్యార్థులను క్రీడలవైపు ప్రోత్సహించడం లేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకొని విద్యార్థి దశ నుండే క్రీడలను ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



# చికిత్స పొందుతూ కోలుకోలేక వివాహిత మృతి



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మండల పరిధిలోని లొద్దిపల్లె గ్రామానికి చెందిన వివాహిత మృతి చెందిందని ఎస్సై తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు కాశపోగు మద్దిలేటమ్మ ను కాశపోగు లింగన్నకు ఐదు సంవత్సరాల కిందట వివాహమైందని ఇద్దరు ఆడపిల్లల సంతానని చిన్న కూతురు జన్మించినప్పటి నుండి మద్దిలేటి అమ్మ మానసిక ఆరోగ్య పరిస్థితి సరిగ్గా లేనందువలన ఆమెను కర్నూల్ లో డాక్టర్లకు చూపించినారని జీవితంపై విరక్తి చెంది ఈనెల మూడవ తేదీ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఉండగా గమనించిన భర్త బంధువులందరూ కలిసి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక ఆదివారం ఉదయం 7 గంటల 40 నిమిషాలకు చనిపోయిందని వెల్దుర్తి మండలం పిక్కినేనిపల్లి గ్రామానికి చెందిన మృతురాలి తల్లి మాధవ కృష్ణవేణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఈ కేసు పై ఓర్వకల్లు తాసిల్దార్ దర్యాప్తు చేస్తున్నారని పోలీసులు తెలిపారు.

# జయరాముడు కుటుంబానికి అండగా ఉంటాం



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** విద్యుత్ షాక్ తగిలి మరణించిన జయరాముని కుటుంబానికి అండగా ఉంటామని పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. సోమవారం విద్యుత్ షాక్ తో మండల పరిధిలోని నన్నూరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్త జయరాముడు మృతి చెందిన సంఘటన తెలుసుకొని పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# విద్యుత్ షాక్ తగిలి చనిపోయిన జయరాముడు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని నన్నూరు గ్రామానికి చెందిన కురువ జయరాముడు సోమవారం విద్యుత్ షాక్ తగిలి చనిపోయాడని వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం పార్టీ నన్నూరు శాఖ కార్యదర్శి ఎస్ మధుసూదన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి సమీపంలోని మంచినీళ్ల మోటార్ వేయడం కోసం స్విచ్ వేయగా ప్రమాదవశాత్తు కరెంటు షాక్ కు గురై చనిపోవడం జరిగిందని చనిపోయిన వ్యక్తి భార్యకూడా గత కొంతకాలం క్రితమే ఉంచడం జరిగిందని వారి ఇద్దరి పిల్లలు అనాథలు అయ్యారని ఇది చాలా బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులను కోల్పోయిన ఇద్దరు పిల్లలకు ప్రభుత్వం ఇక సహాయం అందజేసి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ఎటువంటి ఫిర్యాదు అందలేదనిఎవరైనా ఫిర్యాదు చేస్తే ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తామని ఎస్ఐ తెలిపారు.

# కొలిమిగుండ్లలో పోలీసుల కవాతు



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః** మండల కేంద్రమైన కొలిమిగుండ్ల, బెలుం గ్రామాలలో పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులతో కలిసి పోలీసు కవాతు నిర్వహించి నాటుసారా అమ్మే వారి ఇండ్లను తనిఖీ చేయడం జరిగింది. మండలంలో ఎక్కడైన నాటుసారా అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటావమని కొలిమిగుండ్ల సి.ఐ రమేష్ బాబు తెలిపారు.

# పరిహారం అందని బాధితులకు నగదు పంపిణీ



పరిహారం అందజేస్తున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఆగస్టు 30, 31 తేదీలలో కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న గృహాలకు నష్టపరిహారం అందించామని సాంకేతిక కారణాల వల్ల పరిహారం అందని బాధితులకు నగదు పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి వెల్లడించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సెంటినరీ హాల్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలలో భాగంగా నష్టపరిహారం అందని పదిమంది బాధితులకు రూ.లక్ష నగదును బాధితులకు అందజేశారు. ఈసందర్భంగా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ అధిక వర్షాలతో దెబ్బతిన్న పంటలు, గృహాలు, పశుసంపద బాధితుల పరిహారానికి సంబంధించి బ్యాంక్ ఖాతాలో ఆధార్ అనుసంధానం కాకపోవడం, ఇతర సాంకేతిక కారణాలతో నిధులు జమకాని 10మంది బాధితులకు నగదు పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం నష్టపరిహారం అందని బాధితుల అంశాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని సంబంధిత మొత్తాలను కలెక్టర్ల అకౌంట్‌లలోకి జమ చేసి నష్టపరిహారం అందని బాధితులకు అందజేయాలని ఆదేశించిందన్నారు. ఈమేరకు అధిక వర్షాలకు దెబ్బతిన్న 331 గృహ బాధితులకు గాను 321 మంది ఖాతాల్లో నిధులు జమయ్యాయని మిగిలిన 10మంది బాధితులకు ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున రూ.లక్ష నగదును పంపిణీ చేశామని కలెక్టర్ తెలిపారు. జాయింట్ కలెక్టర విష్ణుచరణ్, డీఆర్వో పద్మజ తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లోకి నూతన ఆర్ఐలు


విధుల్లో చేరుతున్న ఆర్ఐలు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** గత శుక్రవారం నగర పాలక నూతన ఆర్ఐలుగా నియమితులైన ఎస్.శేషాద్రి, ఎం.రాజు, ఎస్.తిప్పన్న, పి.భార్గవ, ఎం.నాగరాజు విధుల్లో చేరారు. సోమవారం అదనపు కమిషనర్ ఆర్‌జివి.కృష్ణను కలిసి జాయినింగ్ పోర్టు ఇచ్చిన నూతన ఆర్ఐలు అనంతరం మేనేజర్ చిన్నరాముడును కలిశారు. చిన్న వయసులోనే తొలిసారి కీలక బాధ్యతలు దక్కడం శుభపరిణామమని, సంస్థకు మంచి పేరు వచ్చేలా ప్రజలకు సేవలు అందించాలని వారు సూచించారు.

# ఆలూరు ఎక్సైజ్ స్టేషన్‌లను తనిఖీ


మాట్లాడుతున్న ఎన్ఫోర్స్ మెంట్ అసిస్టెంట్ కమీషనర్ హనుమంత రావు

**ఆలూరు, మేజర్ న్యూస్:** ఆలూరు నియోజకవర్గంలోని సరిహద్దు చెక్ పోస్టులు, ఆలూరు ఎక్సైజ్ స్టేషన్ లను అసిస్టెంట్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ కమీషనర్ హనుమంత రావు,అసిస్టెంట్ ఎన్ఫోర్స్ మెంట్ సూపరిండెంట్ రాజశేఖర్‌గౌడ్ లు కలిసి తనిఖీ చేశారు.వారు మాట్లాడుతూ దసరా తర్వాత జిల్లాలో నూతన ఎక్సైజ్ విధానం అమలు కానుందని కావున దానికి అనుగుణంగా అధికారులు మ్యాప్ ను సిద్ధం చేసుకోవాలన్నారు.అలాగే దసరా సందర్భంగా దేవరగట్టులో జరిగే బన్ని ఉత్సవం సందర్భంగా అక్రమ మద్యం రాకుండా చర్యలు చేపట్టాలని సారా తయారు గ్రామాలపై నిఘా ఉంచి వారికి అవగాహన కల్పించాలని అన్నారు.కార్యక్రమంలో సి.ఐ. లలితాదేవి,ఎస్సై నవీన్ సిబ్బంది పాల్గొన్నారు.

# వాటర్ షెడ్‌తో రైతులకు అధిక ప్రయోజనం



**హాలహర్వి., మేజర్‌న్యూస్:** వాటర్ షెడ్ ప్రాజెక్టు తోనే రైతులకు అధిక ప్రయోజనం కలుగు తుందని ప్రాజెక్టు పి.ఓ. వలీబేగ్ తెలిపారు. సోమవారం మండల పరిధిలో బాపురం గ్రామ సచివాలయంలో గ్రామ నూతన కమిటీని ఎంపిక చేశారు. చైర్మన్ గా ముక్తనగౌడ్, వైస్ చైర్మన్ గా లక్ష్మి తో పాటు 11 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేశారు. రైతులకు వ్యవసాయ పనులు, గ్రామాభివృద్ధికి అవసరమైన పనులు కమిటీ పర్యవేక్షణలో జరుగుతాయన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అబ్దుల్‌అజిద్, తెదేపా క్లస్టర్ ఇంచార్జ్ ప్రహ్లాద రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# ఆలూరు అభివృద్ధికి సహకరించండి : ఎమ్మెల్యే విరుపాక్షి

## వేదావతి, నగరడోణ ప్రాజెక్టులకు నిధులు కేటాయించండి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే విరుపాక్షి

**ఆలూరు, మేజర్‌న్యూస్:** ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని జిల్లా కలెక్టర్ రంజిత్ భాషను ఎమ్మెల్యే విరుపాక్షి కోరారు.సోమవారం కర్నూల్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన స్వర్ణాంధ్ర విజన్ సమీక్షలో వారు మాట్లాడుతూ ఆలూరు నియోజక వర్గ అభివృద్ధికి సహకారం అందించాలని వేదావతి, నగర డోన,ఏబిసి కెనాల్ కు హంద్రీనీవా నుండి తూము ఏర్పాటు చేయాలని వారు కోరారు.అలాగే దేవరగట్టులో దసరా రోజు జరిగే బన్ని ఉత్సావాలను అడ్డం పెట్టుకొని కొంతమంది కుట్రలు చేస్తారని ఇది వరకే జిల్లా ఎస్పీ,కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. అలాగే రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ ఆలూరు లో అధ్వాన పరిస్థితిలో ఉన్నాయని కావున జిల్లా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు.


జిల్లా కలెక్టర్ కు విన్నవిస్తున్న ఎమ్మెల్యే విరుపాక్షి

# ప్రతి సాగుపై రైతులకు అవగాహన




**ఓర్వకల్లు, మెజర్‌న్యూస్ :** మండల పరిధిలోని హుస్సేనాపురం గ్రామంలో ప్రపంచ పత్తి దినోత్సవం సందర్భంగా సోమవారం పత్తి పంటపై కర్నూలు వ్యవసాయ శాఖ నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సంయుక్తంగా రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కర్నూలు ఏరువాక కేంద్రం నుండి డాక్టర్ సుజాతమ్మ మాట్లాడుతూ పత్తిలో అధిక దిగుబడితోపాటు పత్తినానితను పెంచడంపై రైతులకు పలు సూచనలు చేశారు, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నుండి డాక్టర్ మోహన్ విష్ణువర్ధన్, డాక్టర్ రవి ప్రకాష్ మాట్లాడుతూ రాబోయే కాలంలో అధిక సాంద్రతతో పత్తి నాటు పద్ధతి యొక్క ప్రాముఖ్యతను యాంత్రీకరణకు ఈ పద్ధతి యొక్క సానుకూలత వివిధ రకాల తెగుళ్ల నివారణ గురించి తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ చైతన్య కుమారి టెక్నికల్ ఏవో దస్తగిరి రెడ్డి శాస్త్రవేత్త రమాదేవి జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి శశిధర్ రెడ్డి మండల వ్యవసాయ అధికారి సుధాకర్ మధు ఏఈవో రైతు సేవ కేంద్రాల సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ఒక వ్యక్తి ఒక మద్యం షాపుకు

# ఎన్ని దరఖాస్తులైనా చేసుకోవచ్చు : ఎక్సైజ్ సిఐ






**కోడుమూరు, మేజర్‌న్యూస్ :** ఒక వ్యక్తి ఒక మద్యం షాపుకు ఎన్ని దరఖాస్తులైనా చేసుకోవచ్చుని, అదేవిధంగా ఒక షాపు దరఖాస్తు చేసిన వ్యక్తి ఇతర షాపులకు కూడా దరఖాస్తు చేసుకోవచ్చనే వెసులుబాటును ప్రభుత్వం నూతన మద్యం పాలసీలో కల్పించిందని ఎక్సైజ్ సీఐ మంజుల సోమవారం తెలిపారు. 2024,2026 సంవత్సరానికిగాను మద్యంషా పులకు ఈ నెల 1 నుండి 9వ తేదీ వరకు ప్రభుత్వం దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించిందన్నారు. కోడుమూరు మండలం 5, గూడూరు మండలం 3,వెల్దుర్తి మండలం 3,బెల్గల్ మండలం 2,కృష్ణగిరి మండలం 1 మద్యం షాపులకు కోడుమూరు ఎక్సైజ్ కార్యాలయంలో దరఖాస్తుల ప్రక్రియ ఈ నెల 9 వ తేదీ వరకు కొనసాగుతోందని, అనంతరం 11 వ తేదిన డిప్పు ప్రక్రియ కర్నూల్ జిల్లా పరిషత్ ప్రాంగణంలో జరుగుతుందన్నారు. జనాభా, ప్రాంతాల ప్రతిపధకాన గూడూరు, కృష్ణగిరి మండలంలో మొదటి సంవత్సరం రు 55/లక్షలు ఉండగా, రెండవ సంవత్సరం రు 60.50 లక్షలు డిప్పులో గెలుపొందినవారు చెల్లించాల్సి ఉంటుండగా, కోడుమూరు, వెల్దుర్తి, బెల్గల్, మాడలాల్లో డిప్పు దక్కించుకునేవారు మొదటి సంవతర్సరం రు 65/లక్షలు, రెండో సంవత్సరం రు 71, 50/చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. దరఖాస్తు దారుడు ప్రతి దరఖాస్తుకు రు 2 లక్షలు చెల్లించి దరఖాస్తు చేసుకో వాలన్నారు. ఒక షాపు కు ఒకరు ఎన్ని దరఖాస్తులైనా వేసుకోవచ్చు,అలాగే ఒకరు ఎన్ని షాపులకైనా దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. దరఖాస్తు చేసుకొన్న రుసుము రు 2/లక్షలు వాపసు ఇవ్వబదన్నారు. దరఖాస్తు పద్ధతి ఆఫ్లైన్, ఆన్లైన్, హైబ్రిడ్ పద్ధతిలో జరుగుతుందని, అన్లైన్ లో ఎక్కడినుండైనా %ంట్ప్రజూం:ఫ్రజూటంజూశీయవఓ.ఏశీఎ% ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చుని, పేరు వివరాలు, గుర్తింపుకార్డు ఆధారాలతో నమోదు చేసుకోవాలన్నారు. ఆన్లైన్ పై అవగాహనలేనివారు స్థానిక ఎక్సైజ్ కార్యాలయానికి ఫోటోలు, గుర్తింపు కార్డులను తెచ్చుకుంటే కార్యాలయంలోని సిబ్బంది నమోదు చేయించడానికి కౌంటర్ లను ఏర్పాటు చేశామన్నారు. హైబ్రిడ్ విధానం బ్యాంక్ లో చలనా తీసుకొని దానిద్వారా దరఖాస్తు చేసుకోవచ్చుని అన్నారు. చివరిరోజు ఆన్లైన్ సరోవర్ సక్రమంగా పనిచేయక, బిజీగా ఉంటుంది కాబట్టి దరఖాస్తు చేసుకొనేవారు ముందుగానే చేసుకోవాలని, సోమవారం మధ్యాహ్నం సమయానికి 60 దరఖాస్తులు వచ్చాయని సీఐ మంజుల తెలిపారు.

# శనగ విత్తనాలు పంపిణీ

**చిప్పగిరి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఏరూరు గ్రామ సచివాలయం నందు ప్రభుత్వం సబ్సిడీ ద్వారా శనగ విత్తనాలను మాజీ జడ్పిటిసి మీనాక్షి నాయుడు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల కోసం 25 శాతం సబ్సిడీతో 9400 ధర ఉన్న శనగలు 7050 రూపాయలకు అందిస్తున్నారని అన్నారు.కావున రైతులు సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.కార్యక్రమంలో ఆదూరి చంద్రశేఖర్, రంగస్వామి,నరసింహులు, రామచంద్ర లు పాల్గొన్నారు.

## హోరాహోరీగా 42వ

# జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ క్రీడాపోటీలు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని గురురాజా ఆధ్వర్యంలో 42వ జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో ఈనెల నుంచి జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు రెండో రోజు హోరాహోరీగా జాతీయ సాఫ్ట్‌బాల్ క్రీడలు జరుగుతున్నాయి. అనంతరం బాలుర బృందంలో కర్నాటక, గుజరాత్ తలబడడంతో కర్నాటక విజయాలు సాధించింది. ఒరిస్సా, హిమాచల్‌ప్రదేశ్ ఈరెండు జట్ల మధ్య జరిగిన జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలలో హిమాచల్‌ప్రదేశ్ 4-3తేడాతో విజయాలు సాధించింది. బాలికల హోరాహోరీ ఆడడంతో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌పై ఢిల్లీ విజయం సాధించింది. బీహార్‌పై మధ్యప్రదేశ్, బెంగాల్‌పై 4-3తేడాతో విజయాలు సాధించగా బాలికల విభాగంలో ప్రీ క్వార్టర్స్ ఫైనల్‌కు చేరిన జట్లు తెలంగాణా, చండీఘర్, హర్యానా, ఢిల్లీ మధ్య ప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, ఛత్తీస్‌ఘడ్, రాజస్థాన్, పంజాబ్, ఒరిస్సా, బాలుర విభాగంలో రాజస్థాన్, బీహార్, తెలంగాణా, ఢిల్లీ, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్, కేరళ, హర్యాణా, ఆంధ్రప్రదేశ్, జమ్మూకాశ్మీర్, తమిళనాడు, మహారాష్ట్ర, చండీఘర్, చత్తీస్‌ఘడ్, కర్నాటక, క్వార్టర్ ఫైనల్ చేరుకున్న జట్లు క్రీడల్లో రాష్ట్రసాఫ్ట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి నాగేంద్ర తెలిపారు. పరిచయ వేదిక కార్యక్రమానికి రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డాక్టర్ రామకృష్ణారెడ్డి, గురురాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మౌలాలిరెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డాక్టర్ రామకృష్ణారెడ్డి


క్రీడాకారులతో శ్రీగురురాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మౌలాలిరెడ్డి

# అడవి బిడ్డలకు అండగా ఉంటా : ఎమ్మెల్యే

- నాగలూటిచెంచులకు టార్పాలిన్ పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే
- చెంచులకు ఇల్లు నిర్మించి మెరుగైన సేవలందేలా చూస్తా
- అధికారులు చెంచుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** అడవిని నమ్ముకొని అటవీ ఫలసాయంపై జీవనం సాగించే అడవి బిడ్డలైన చెంచులకు అండగా నిలిచి వారి జీవితాల్లో వెలుగులు నింపి అభివృద్ధి బాటలో నడిపిస్తానని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని నాగలూటి చెంచు గూడెంలో ఐటిడిఎ ఇన్చార్జి పిఓ సురేష్‌కుమార్, ప్రాజెక్టు మేనేజర్ కెజి నాయక్ ఆధ్వర్యంలో టార్పాలిన్ పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి హాజరై పంపిణీ చేశారు. ముందుగా ఐటిడిఎ అధికారులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, చెంచులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ చెంచుల అభివృద్ధికి తన తండ్రి కాలం నుంచి కూడా ఎన్నో సంక్షేమాభివృద్ధి కార్యక్రమలను చేపట్టడం జరిగిందని అన్నారు. చెంచులను ప్రగతి పతంలో


చెంచులకు టార్పాలిన్ పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి

నడిపిస్తు నాగరిక ప్రపంచంలోకి రప్పించాలన్నదే తమ ధ్యేయమని తాను కూడా చెంచుల అభివృద్ధికి ఎంతో కృషి చేశానని అన్నారు. అడవినే నమ్ముకొని అడవిలో లభించే ఫలసాయంపై ఆధారపడి జీవనం సాగించే స్థాయి నుంచి చెంచులు అభివృద్ధి చెందారని, గిరిజనాభివృద్ధి సంస్థ ద్వారా అనేక సంక్షేమాభివృద్ధి పథకాలను అమలు చేసి అందించామని అన్నారు. కూటమి ప్రభుత్వంలో కూడా మరింత మెరుగైన సేవలందించి చెంచులకు వచ్చే ప్రతి పథకాన్ని ప్రతి గడపకు అందిస్తామన్నారు. చెంచులకు ఇల్లు నిర్మించి ఇచ్చే బాధ్యతను ప్రభుత్వమే తీసుకుందని, చెంచులకు ఇంటితో పాటు గూడెంలో అన్ని మౌలిక వసతులు కల్పించి ఆదర్శ గూడేలకు తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రభుత్వం అందించే ప్రతిపథకాన్ని సద్వినియోగం చేసుకోని చెంచులు ఆర్థికంగా ఎదిగి అడవిని వీడి అభివృద్ధికిలో రావాలని, అందుకు తనవంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని అన్నారు. చెంచుల విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. చెంచులను అభివృద్ధి వైపులు అడుగులు వేయించాలన్న ప్రభుత్వ సంకల్పానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు శివప్రసాద్ రెడ్డి, వంగాల శివరామిరెడ్డి, కొండలరావు, కురుకుంద బాబు, రవినాయక్, దినకర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, చెంచులు తదితరులు పాల్గొన్నారు.

# మహానంది క్షేత్ర అభివృద్ధి పనులకు రూ.1లక్ష విరాళం

- అన్నదానానికి రూ.50వేలు విరాళం

**మహానంది, మేజర్‌న్యూస్:** మహానంది పుణ్యక్షేత్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు గాను నంద్యాల రావూస్ విద్యాసంస్థల అధినేత అప్పారావు రూ. 1లక్ష విరాళాన్ని అందజేశారు. సోమవారం ఆలయ ఏఈఓ మధుకు ఈ మొత్తాన్ని అందజేయగా దాతను ఆలయ మర్యాధలతో సత్కరించి స్వామివార్ల తీర్థ ప్రసాదాలు అందజేశారు.

**అన్నదానానికి విరాళాలు :** మహానంది పుణ్యక్షేత్రంలో ప్రతినిత్యం భక్తులకు నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి రూ. 50వేలు విరాళం అందజేశారు. నంద్యాల జిల్లా పారుమంచాల గ్రామానికి చెందిన సుధాకర్ రెడ్డి రూ. 50వేలు అందజేశారు. అలాగే బాపట్ల జిల్లా నడిమి పల్లి గ్రామానికి చె ందిన సునీల్ కుమార్ రూ. 10,116లు విరాళం అందజేశారు. దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి బాండ్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్‌పెక్టర్లు శ్రీనివాసులు, రామశివలు పాల్గొన్నారు.


క్షేత్ర అభివృద్ధి కొరకు రూ. 1లక్ష అందజేస్తున్న అప్పారావు

# రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

- పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి అన్నారు. కల్లూరు మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో సోమవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు 25శాతం సబ్సిడీపై పప్పుసెనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు వ్యవసాయానికి పెద్దపీట వేశారన్నారు. రైతులకు అన్ని విధాల అండగా నిలిచి వారి అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. అదే సబ్సిడీపై రైతులకు ఎరువులను పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి వరలక్ష్మి, సహాయ వ్యవసాయాధికారి సాలురెడ్డి, మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి, స్టాఫ్ బిందు, ఈశ్వరమ్మ, అరుణ, వసుంధ, గ్రామ నాయకులు పుల్లారెడ్డి, వెంకటస్వామి, రాధాక్రిష్ణారెడ్డి, నాగిరెడ్డి, శివ, రామిరెడ్డి పాల్గొన్నారు.


విత్తనాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

# జగత్ జననీ.. లలిత త్రిపుర సుందరీ

★ ఐదవరోజు భక్తులకు అమ్మవారి దర్శనం

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** లోక రక్షణి.. జగత్ జననీ..మమ్ముఏలు మహాకాళీగా.. దుర్గ మాతవై మా కోర్కెలు తీర్చే అమ్మలగన్న అమ్మావు నీవంటూ భ క్తులు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను ఐదురోజులుగా అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు.. సోమవారం ఎమ్మిగనూరు పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరీ ఆలయంలో అమ్మవారు అర్ధనారీశ్వరిగా భక్తులకు దర్శన అందించారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గురజాల రామలింగేశ్వర స్వామి ఆలయంలో పర్వత వర్ధినీ దేవి అమ్మవారు మహాలక్ష్మిగా ,సోమల గూడూరులో పెద్దమ్మతల్లి లలిత త్రిపుర సుందరీగా భక్తుల పూజలు అందుకున్నారు. అమ్వారికి కుంకుమార్చన, అభిషేకం పుష్పలంకారణ చేపట్టారు.. ఎమ్మిగనూరు పట్టణంలో తోపాటు గ్రామాల్లో సైతం శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నారు.


అర్ధనారీశ్వరీగా దర్శనం అందిస్తున్న వాసవీమాత

# మన నంద్యాల మన బాధ్యత వార్డు పర్యటన

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్** :నంద్యాల పట్టణంలోని 42వ వార్డు పెద్దబండ, తెలుగుపేట వద్ద పలు అభివృద్ధి కార్యక్రమాలకు పనులు ప్రారంభం కావడంతో వాటిని టీడీపీ జిల్లా కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పరిశీలించారు. వార్డు టీడీపీ నాయకులు వెంకట్ ఆధ్వర్యంలో ఫిరోజ్ డ్రైనేజీ, మంచినీరు పైపులైన్లను పరిశీలించారు. మంత్రి ఫరూక్ ఆదేశాలతో ఈ పనులకు సంబంధించిన ప్రణాళికలు ఆమోదం పొందడంతో వార్డులో పనులు ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా ఫిరోజ్ వార్డు ప్రజల సమక్షంలో పనులను పర్యవేక్షించి నాణ్యమైన పనులు చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న వివిధ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు.


42వ వార్డులో అభివృద్ధి పనుల ప్రారంభాన్ని పరిశీలిస్తున్న ఎన్ఎండి ఫిరోజ్, వార్డు ఇన్‌చార్జి వెంకట్

# పంచాయతీ కార్యదర్శులు బాధ్యతలు స్వీకరణ

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండలంలోని జొన్నగిరి, పగిడిఆరయి, గ్రామ పంచాయతీల కార్యదర్శులు సోమవారం నారాయణ స్వామి, రాజు నాయక్ లు బాధ్యతలు స్వీకరించారు. చిప్పగిరి మండలంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి నారాయణస్వామిని జొన్నగిరికి బదిలీ చేశారు. తుగ్గలిలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి రాజునాయక్‌ను పగిడిరాయికి బదిలీ చేశారు. దీంతో వారు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జొన్నగిరి సర్పంచ్ ఓబులేసు, గ్రామ ప్రజలు పంచాయతీ కార్యదర్శి నారాయణస్వామిని కలిసి శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, ప్రజల సహకారంలో ప్రజలకకు అవసరమైన మౌలిక వసతులను ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేస్తామని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు.


నారాయణస్వామిని సత్కరిస్తున్న సర్పంచ్ ఓబులేసు

# నాలుగేళ్ల బాలుడికి అరుదైన కిడ్నీ వ్యాధి

- దక్షిణ భారతదేశంలో మొట్టమొదటి కేసు
- సరైన చికిత్సతో నయం చేసిన కర్నూలు కిమ్స్ హాస్పిటల్ వైద్యులు


డాక్టర్ అనంతరావు

**కర్నూలు సిటీ, మేజర్‌న్యూస్:** ప్రపంచంలోనే అత్యంత అరుదైన కిడ్నీ వ్యాధి కర్నూలులో వెలుగు చూసింది. సరైన సమయానికి వ్యాధిని సరిగ్గా గుర్తించడంతో రోగికి ఖచ్చితమైన చికిత్స చేసి ఊరట కల్పించిన ఘనత కర్నూలు కిమ్స్ ఆసుపత్రిలోని కన్సల్టెంట్ నెఫ్రాలజిస్టు డాక్టర్ కె.అనంతరావును దక్కింది. ఇందుకు సంబంధిచిన వివరాలను ఆయన వెల్లడించారు. కర్నూలు నగరానికి చెందిన నాలుగేళ్ల బాలుడు గత రెండు నెలలు కాళ్లు, ముఖం వాపు రావడంతో ఇబ్బంది పడుతున్నారని ఆసుపత్రికి తీసుకవచ్చారు. కొన్ని పరీక్షలు చేయగా మూత్రంలో ప్రోటీన్ లీకేజీ కనిపించింది. దాంతో దాన్ని నెఫ్రోటిక్ సింద్రోమ్‌గా భావించారు. దాంతో స్టెరాయిడ్స్ చికిత్స మొదలుపెట్టారు. కానీ ఫలితం లేకపోవడంతో నా వద్దకు పంపారు. ఇది స్టెరాయిడ్‌కు లొంగని నెఫ్రోటిక్ సింద్రోమ్ అని డయాగ్నైజ్ చేశాం. ఆ బాలుడికి వచ్చింది ప్రపంచంలోనే అత్యంత అరుదైన లిపోప్రోటన్ గ్లోమెరులోపతి అని గుర్తించాం. దక్షిణ భారతదేశంలో ఇదే మొదటికేసు. ఈ వ్యాధిని గుర్తించడంతో ముందుగా స్టెరాయిడ్ చికిత్స ఆపేసి లిపోప్రోటిన్ గ్లోమెరులోపతిని నియంత్రించే మందులు వాడాం. దాంతో వ్యాధి నియంత్రణలోకి వచ్చింది. దీంతో బాలుడి ప్రాణాలను కాపాడమన్నారు.

# స్కందమాత అలంకారంలో శ్రీ చౌడేశ్వరీమాత

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** నందవరం శ్రీ చౌడేశ్వరీదేవి అమ్మవారి దేవస్థానం నందు దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా ఐదవ రోజు అమ్మవారు స్కంతమాత అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని ప్రాతఃకాలం నందే మేల్కొపి అభిషేకాలు, నిత్యార్చన, విశేష పూజలు నిర్వహించి యాగశాల నందు ఆలయ వేద పండితులు అర్చకుల ఆధ్వర్యంలో పూజలను నిర్వహించి కుమార సూక్త పారాయణ , ఛండీ పారాయణ, సహస్రనామార్చన, వేద పారాయణము నిర్వహించడం జరిగింది. అనంతరం అమ్మవారు స్కందమాత అలంకారంలో భక్తులను అనుగ్రహించారు. ఈ అలంకారంలో అమ్మవారిని దర్శించుకుంటే సంతాన సంబంధిత దోషాలు తొలుగుతాయని పిల్లలకు బాల అరిష్ట దోషాలు తొలుగుతాయని భక్తుల విశ్వాసం ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారిని కామేశ్వరమ్మ, మాజీ ఛైర్మెన్ పి.వి కుమార్ రెడ్డీలు పాల్గొన్నారు.


స్కందమాత అలంకారంలో చౌడేశ్వరీమాత

సూర్య
మంగళవారం | 08 అక్టోబరు 2024

# శ్రీ అన్నపూర్ణ దేవి అలంకరణలో అమ్మవారు



**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని రాముల దేవాలయం సమీపంలో ఉన్నశ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో దేవి శరవన్నవరాత్రులు సందరరేగా అర్చకులు విశ్వం స్వామి అర్చకత్వమున సోమవారం శ్రీ అన్నపూర్ణ దేవి అలంకరణ రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు. అర్చన సేవా భక్తులు ఎన్. వి. ఎస్. నూకల వెంకటేశ్వర్ల దంపతులు, చాటకొండ మధు రాఘవేంద్ర ప్రసాద్, ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం ప్రసాద వితరణ చేసిన వారు షరాఫ్ కుమార్ స్వామి, చాటకొండ మధు రాఘవేంద్ర ప్రసాద్‌ల ఆధ్వర్యంలో భక్తులకు విందు ఏర్పాటు చేశారు.

## శ్రీ ఉపాంగ లలితాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ వాసవీమాత



ఉపాంగ లలితా దేవి అలంకారంలో వాసవి మాత

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం తోట ఉత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉద్యాన వనంలో అమ్మవారు విహరించే విధంగా అమ్మ వారి శాలను విశేష మొక్కలతో అలంకరించి తోటఉత్సవాన్ని నిర్వహించారు. సోమవారం రాత్రి అమ్మవారిని శ్రీ లలితాదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు దేవిశెట్టి హరీష్ బాబు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారి ఉత్సవ మూర్తిని స్వర్ణాభరణాలతో అలంకరించి అలంకార మండపంలో కొలువు తీర్చి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారికి మహా నైవేద్యాలను సమర్పించారు.తమిళనాడు అంబూరు వాస్తవ్యులు సౌందర్య రాజన్ అమ్మవారిని శ్రీ లలితాదేవి రూపంలో అలంకరించారు. ఈ సందరరేగా పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీ లలితా సహస్రనామ స్తోత్ర పారాయణం, హెూమము , కుంకుమార్చన, అష్టోత్తర పూజలను నిర్వహించినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేవిశెట్టి హరీష్ బాబు తెలిపారు.

# గ్రామాల అభివృద్ధికి కృషి చేయండి

**-టిడిపి నాయకులు ఎల్వి. నాయుడు, మల్లేష్ చౌదరి**



ఎంపిడిఓకు అభినందనలు తెలుపుతున్న దృశ్యం

**దొర్నిపాడు మేజర్ న్యూస్ :** దొర్నిపాడు మండలంలోని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలనీ మండల టిడిపి నాయకులు లింగుట్ల వెంకట నాయుడు. వడ్లమూడి మల్లేష్ చౌదరిలు ఎంపిడిఓ సావిత్రిని కోరారు.సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇటీవల సాధారణ బదిలీలో భాగంగా దొర్నిపాడు మండల ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టిన సావిత్రిని కలసి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆళ్లగడ్డఎమ్మెల్యే భూమా అఖిలప్రియ టిడిపి నేత భార్గవ్ రామ్ నాయుడు ఆధ్వర్యంలో నియోజకవర్గం అన్ని విధాలు గాఅభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్టం అన్నివిధాలుగా అభివ ృద్ధి చెందుతుందని మహిళలకు దీపావళి కానుకగా ఉచిత గ్యాస్ సిలిండర్స్ ఇవ్వడం జరుగుతుందిఅని అన్నారు. అనంతరం ఎంపిడిఓ సావిత్రి మాట్లాడుతూ ఎమ్మెల్యే అఖిలప్రియ మండల టీడీపీ నాయకులతో కలసి మండల్లాన్ని అన్ని గ్రామ పంచా యతీలను అభివృద్ధి చేసుకుందామని అందుకు అందరి సహకారం తీసుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని ఆమె తెలిపారు. టిడిపి నాయకులు లింగుట్ల వెంకటనాయుడు మల్లేష్ చౌదరి మాజీ సర్పంచ్ నాగన్న నారాయణ స్వామి ఎండూరి మోహన్ కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగులకు త్రిచక్ర వాహనాలు ఇవ్వాలని వినతి

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** ప్రభుత్వం ద్వారా దివ్యాంగులకు త్రిచక్ర వాహనాలు ఇప్పించాలని స్థానిక 19వ వార్డు టిడిపి ఇంచార్జ్ శ్రీనివాస ఆచారి కోరారు. సోమవారం ఆయన ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ను కలిసి అర్జీని సమర్పించారు. గతంలో కూడా కొంతమంది దివ్యాంగులకు ద్విచక్ర సైకిళ్లు ఇచ్చారు. కానీ వారు వాటిని సరిగా నడపలేక అనేక అవస్థలు పడుతున్నారని అందులో పేర్కొన్నారు. ఇతర పనుల నిమిత్తం ఎక్కడికైనా వెళ్లామంటే దివ్యాంగులకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్పష్టం చేశారు. గనుక మానవతా దృక్పథంతో అర్హులైన ప్రతి ఒక్కరికీ దివ్యాంగుల సంక్షేమ శాఖ ద్వారా మోటారుతో కూడిన త్రిచక్ర వాహనాలను అందజేయాలని శ్రీనివాస ఆచారి సబ్ కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.



# విజయవాడ వరద బాధితులకు అండగా నిలిచిన న్యూక్లియస్ జూనియర్ కళాశాల

**మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు రూ.1,10,000ల చెక్కును అందజేసిన న్యూక్లియస్ జూనియర్ కళాశాల బృందం**





**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** విజయ వాడ వరద బాధితులకు అండగా న్యూక్లియస్ జూనియర్ కళాశాలనిలిచింది, సోమవారం రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌కు నంద్యాల న్యూక్లియస్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ ఎస్ మురళీధర్ రెడ్డి , డైరెక్టర్ ఎన్.వి.వాసుదేవరెడ్డి మరియు అధ్యాపకులు, కాలేజీస్టాఫ్ , కళాశాల విద్యార్థుల సహకారంతో 1,10,000 రూపాయల చెక్కును విజయవాడ వరద బాధితుల సహాయార్థం అందజేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో వరదలు రావడంచాలాబాధాకరమైన విషయమని, చాలా మంది ప్రజలు నిరుపేదలుగా మిగిలారని వారికోసం తమ వంతు సహాయార్థం రూ. 1,10,000 ల చెక్కును సీఎం రిలీఫ్ ఫండ్ కి అందజేస్తున్నామని తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రిఎన్ఎండిఫరూక్ వారిని అభినందించారు. ప్రతి ఒక్కరూ ఇలా ముందుకొచ్చి తమ వంతు సహాయ సహకారాలు వరద బాధితులకు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొన్నారు.

# అన్నపూర్ణదేవిగా శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారు



**గడివేముల మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో ఐదవ రోజు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు అన్నపూర్ణా దేవిగా దర్శనమిచ్చారు. అశ్వయుజ శుద్ధ పంచమి సోమవారం అనురాధ నక్షత్రం నందు ఆలయ అర్చకులు వసంతలక్ష్మి, సత్యనారాయణ శర్మలచే అన్నపూర్ణా దేవి కుంకుమార్చన, శివాభిషేకం, మహా మంగళహారతి తీర్థ ప్రసాధన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం చిన్నారులతో భరతనాట్య ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వసంతలక్ష్మి మాట్లాడుతూ అన్నపూర్ణా దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారని, సకల చరాచర సృష్టికి ప్రాణాధారమైన అన్నం ఈ తల్లి దయవల్లనే లభిస్తుందన్నారు. అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపం అని పెద్దలు చెబుతారు.ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బొంతల మధుసూదన్ గుప్తా, ఉపాధ్యక్షులు ఆర్ సతీష్‌కుమార్, ఎన్.మల్లికార్జున, కార్యదర్శి సి.విరమణయ్య, ఉపకార్యదర్శి సురేష్ కుమార్,సలహాదారులు బుజ్జయ్య, ఈపూరి పద్మనాభయ్య, శ్రీనివాసులు,కార్యవర్గ సభ్యులు, ఆర్యవైశ్య సోదర సోదరీమణులు, యువతి యువకులు పిల్లలు పాల్గొన్నారు.

# నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదు..



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** ఓటమిని జీర్ణించుకోలేకే ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి తమ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆళ్లగడ్డ మండల టీడీపీ కన్వీనర్ శీలం హరికుమార్‌రెడ్డి, టిడిపి నాయకులు సింగంభారత్‌రెడ్డి లుతీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం సర్పంచ్ వ్యవస్థను భ్రష్టు పట్టించిందన్నారు. గ్రామ సర్పంచులకు కనీసం బ్లీచింగ్ పౌడర్ ను కూడా కొనేందుకు నిధులు లేని పరిస్థితి నెలకొని ఉండేదని ఆయన ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎం.ఎల్.ఏ భూమా అఖిలప్రియ 15 వ ఫైనాన్స్ నిధులను అన్ని గ్రామాలకు విడుదల చేయించడం జరిగిందన్నారు. కేవలం 100 రోజుల పాలన లోనే ఎంతో అభివ ృద్ధి జరిగిందని తెలిపారు.ఆళ్లగడ్డలో ఇసుక తరలింపుపై విచారణ జరిపిస్తే నిజాలు తెలుస్తాయన్నారు. అహెూబిలం లో 100 ఎకరాలు తమ ఎంఎల్ఏ అక్రమించారని అంటున్నారని అక్కడ 19 ఎకరాలు అహెూబిలం దేవస్థానం భూమి తప్ప ఆక్రమించేందుకు ఏమైనా ఉందా అంటూ ప్రశ్నించారు. ఈ విషయాన్ని కూడా తాము ఖండిస్తున్నామన్నారు. చేతనైతే ఈ విషయాన్ని నిరూపించాలని సవాల్ చేశారు.తమ ఎమ్మెల్యే అఖిలప్రియ పై నిరాదార ఆరోపణలు చేస్తే వారికి తగిన బుద్ధి చెప్పాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి చాంద్ బాషా, టిడిపి నాయకులు సమతం రాజశేఖర్ రెడ్డి, పడకండ్ల బద్రి సుధాకర్ రెడ్డి, నన్నే బాయ్ గారి జిలాన్ భాష, కోట మాజీ సర్పంచ్ రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ జగజ్జననీ మాతకు భక్తుల నీరాజనాలు

**(మొదటిపేజి తరువాయి..)**

పలుకుతూ భక్తిపాటలు పాడుతూ తన్మయత్వంతో పూజలు చేస్తున్నారు. దీంతో అమ్మవారి ఆలయాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఐదో రోజు సోమవారం అమ్మవారికి ఎంతో వైభవంగా పూజలు చేస్తున్నారు. భక్తులు తెల్లవారుజామునే లేచి తలంటు స్నానం ఆచరించి శుచిగా ఆలయానికి వెళ్లి అమ్మవారిని దర్శించుకుంటూ తమ మొక్కులు తీర్చుకుంటున్నారు. తొమ్మిది రోజులు చేసే పూజలు ఎంతో భక్తిని, ఉన్నతిని పెంపొందిస్తాయని అమ్మవారి కృప ఎల్లవేళలా ఉంటుందని భక్తుల నమ్మకం. మాతను ఉపాసిస్తే కష్టాలను గట్టెక్కించడమే కాకుండా ఏలోటు ఉండదని సర్వత్రా సిద్ధి విజయాలు వరిస్తాయని భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు చేశారు. పట్టణంలోని శ్రీచంద్రశేఖర స్వామి కాళికాంబ దేవి ఆలయంలో మూలవిరాట్ శ్రీకాళికాంబ మాత చెరుకుగడల అలంకరణలో దర్శనమివ్వగా, వేదికపై శ్రీకాళికామాత శ్రీబాలాత్రిపుర సుందరీ దేవీగా దర్శనమిచ్చారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకీలో ఏర్పాటు చేసి పల్లకీ సేవను నిర్వహించారు. శ్రీ బ్రహ్మనందీశ్వరస్వామి ఆలయంలో శ్రీపార్వతీమాత శ్రీఅన్నపూర్ణదేవిగా, కామేశ్వరీదేవి అమ్మవారు శ్రీకాత్యాయినిదేవి అలంకరణలో దర్శనమివ్వగా, సంజీవనగర్ కోదండ రామాలయంలో వెలసిన శ్రీకాశీవిశాలాక్షి అమ్మవారు శ్రీఅన్నపూర్ణదేవి అలంకరణలో దర్శనం ఇచ్చారు. తెలుగుపేటలో వెలసిన శ్రీలక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో మూలవిరాట్‌లకు పంచామృతాభిషేకం, స్నపన తిరుమంజనం, అష్టోత్తర శతనామావళి పూజాదికాలు నిర్వహించగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దుర్గామా ప్రతిమకు శ్రీలలితాదేవిగా దర్శనం ఇచ్చారు. మూలవిరాట్ స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారిశాలలో శ్రీవాసవీమాత ఎంతో సుందరంగా పూల అలంకరణలో దర్శనమివ్వగా ఆర్యవైశ్యులు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.రెండో దేవాలయంగా ప్రసిద్ధి చెందిన శ్రీజగజ్జననీ ఆలయంలో అమ్మవారికి కుంకుమార్చనలు, అభిషేకాలు నిర్వహించగా, శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. బాలాజీ కాంప్లెక్స్ అష్టలక్ష్మి ఆలయం, కోట సుంకులమ్మ, శ్రీనిమిషాంబ దేవి ఆలయాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. బాలాజీ కాంప్లెక్స్ కల్యాణ మండపంలో అమ్మవారు అన్నపూర్ణదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఆలయాలను విద్యుత్ బల్బులతో అలంకరించగా దేవాలయ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు ఏర్పాటు చేశారు.





# ప్రజలకు సుపరిపాలన అందించడమే సీఎం లక్ష్యం..

గోనెగండ్లలో ప్రజాదర్బార్



ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే బీవీ

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** ప్రజలకు సుపరిపాలన అందించడమే సీఎం చంద్రబాబు నాయుడిలక్ష్యం అని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీజయనాగేశ్వరరెడ్డిఅన్నారు. సోమవారం మండల కేంద్రమైన గోనెగండ్లలో ప్రజాదర్బార్ కార్యక్రమం ను ఎమ్మెల్యే బీవీ నిర్వహించారు. ఈ సందరరేగా మండల ప్రజల నుంచి పలు సమస్యలతో కూడిన వినతులను ఆయన స్వీకరించారు. ఆ సమస్యలను పరిష్కరించేందుకు అధికారులతో కలసి క



రైతులకు సబ్సీడీ విత్తనాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బీవీ

ృషి చేస్తామన్నారు. ప్రజలకు సుపరిపాలనతో పాటు సత్వరన్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంట ఉన్నామని అందులో బాగంగానే ప్రజల సమస్యలను పరిష్కరించేందకు మండల స్థాయిలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. మండలంలోని పలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తమ సమస్యలను విన్నవించేందుకు వచ్చారు. ప్రజా వినతులను స్వీకరించిన ఎమ్మెల్యే బీవీ వాటిని పరిష్కరించేందుకు గానుసంబందిత అధికారులకు వినతులను అందజేశారు. వాటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ కుమారస్వామి, ఎంపీడీవో మణిమంజరి, ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ శ్రీనివాసరెడ్డి, పీఆర్ఎఈ శివశంకర్, సీఐ గంగాధర్, పలు శాఖ అధికారులు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**రైతులకు సబ్సీడీ విత్తనాలు పంపిణీ:** మండలంలోని రైతులకు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి సబ్సీడీ కింద శనగ విత్తనాలను పంపిణీ చేశారు. బీసీ కాలనీలోని రైతు సేవాకేంద్రం దగ్గరఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. రబీసీ సీజన్లో ఈ పంట చలికి బాగా పండుతుందన్నారు. మండలంలకు 850 క్వింటాళ్ల విత్తనాలు విడుదల అయ్యాయని క్వింటం ధర రూ.9400 కాగా సబ్సీడీ రూ. 2350 పోగా మిగిలిన ధర రూ. 7050ని చెలించాలని కోరారు. అరం ఎకరా ఉన్న వారికి 20 కేజీల ప్యాకెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఏడీఏ మహుమద్ బాద్రీ, ఏవో హేమలత, సిబ్బంది టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చండీమాత దేవిగా దర్శనమిచ్చిన శ్రీ భువన గాయత్రీ మాత



**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణ సమీపంలోని 44వ జాతీయ రహదారి పై వెలసిన భువన గాయత్రి శక్తి పీఠం ఆలయంలో దేవి శరవన్నవరాత్రులలోభాగంగా సోమవారం చండీ మాత దేవిగా భువనగాయత్రి అమ్మ వారిని అలంకరించి భువన గాయత్రి పీఠాధిపతి బాలకృష్ణస్వామి ఆధ్వర్యంలో అమ్మ వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు, కుంకుమ అర్చనలు,భువన గాయత్రి యజ్ఞం నిర్వహించారు. భువన గాయత్రి మాత దర్శనానికి వచ్చిన భక్తులకు సభ్యులు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు జూలకంటి రఘునాథ్ రెడ్డి, లక్ష్మీ సరోజ, జగదీష్, రమణాచారి,హరి సింహ్ నాయుడు, రమణాచలం, హరినాథ్ ఆచారి, తదితరులు పాల్గొన్నారు.

# అండర్ -17 స్కూల్ గేమ్స్ హ్యాండ్‌బాల్ పోటీలకు రాష్ట్రస్థాయికి ఎంపిక



**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు తొమ్మిదవ తరగతి చదువుతున్న ఫరీద్ భాష అనే విద్యార్థి రాష్ట్రస్థాయి అండర్ 17 స్కూల్ గేమ్స్ హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయులు శ్రీ కోటయ్య తెలిపారు. ఈ విద్యార్థి ఈనెల 1వ తేదీన నంద్యాలలో జరిగినటువంటి జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ ఎంపిక పోటీ నందు పాల్గొని ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎన్నికైనట్లు పిడి దాదా పీర్ తెలిపారు. ఈ విద్యార్థి ఈనెల ఏడో తేదీ నుంచి రాజమండ్రిలో జరుగుతున్న అండర్ 17 స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి పోటీలలో మన జిల్లా జట్టు తరపున పాల్గొంటు న్నాడు. ఈ విద్యార్థిని పాఠశాల కమిటీ చైర్మన్ గౌస్ మొహిద్దిన్ అభినందిస్తూ రాష్ట్రస్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు.

# రెవెన్యూ అధికారులు మాకు న్యాయం చేయండి

**ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తహశీల్దార్‌కు భూ సమస్య పరిష్కరించాలని బాధితుల మొర**

**మూడు నెలలుగా అధికారుల చుట్టూ .. అయిన పరిష్కారం చూపని రెవిన్యూ అధికారులు..**



బాధితుడు వడ్ల పాండు

**సి.బెళగల్,మేజర్‌న్యూస్ :** సి.బెళగల్ మండల పరిధిలోని మారందొడ్డి గ్రామ రెవిన్యూ పంచాయతీలో భూసమస్య పరిష్కరించాలని సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ప్రజా పరిష్కారవేదికలో తహశీల్దార్ శ్రీనివాస రెడ్డికు వినతి పత్రం సమర్పించారు. మారందొడ్డి గ్రామంలో సర్వేనెంబర్- 362బి4,362సి4,362బి,362సి, 362సి7, 362బి5,362సి5 లలో 5.69 ఎకరములు సదురు గ్రామానికి చెందిన దోమల రంగన్న తండ్రి ఎర్రన్న, వడ్ల పాండు తండ్రి నరసింహయ్య, పెద్ద ఉసేన్ తండ్రి ఖాదర్ సాహెబ్, కురువ వెంకటేష్ తండ్రి దస్తగిరిల పెద్దల పేరుతో 1970 సం,,లలో సదురు భూమిలో హక్కులు కల్పిస్తూ డి పట్టా ఇవ్వడం జరిగింది. అప్పటి నుండి ఇప్పటి వరకు సదురు భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు, ఇది చూసి జీర్ణించుకోలేని సదురు గ్రామానికి చెందిన గొల్ల శ్రీనివాసులు సదురు భూమిపై కన్నేసి తన దాయాది అనుచరులు గొల్ల నాగేశ్వరమ్మ భర్త తిమ్మప్ప, గొల్ల లక్ష్మి దేవి భర్త చెన్నయ్య, గొల్ల పద్మావతి భర్త శ్రీనివాసులు తో కలిసి సదురు భూమిని గొల్ల శ్రీనివాసులు తండ్రి లేటు హనుమంతు తన వారి పేర్లతో కొందరి రెవిన్యూ అధికారుల అండదండలతో ఆన్లైన్ చేసుకోవడంతో మాకు దిక్కు దోచలేదు సదురు భూమికి సంబంధించిన ఆధారాలు మదగ్గరే వున్నాయి , వారికి ఎలా ఆన్లైన్ చేశారు దీనిపై పూర్తి స్థాయి విచారణ చేసి అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి ఆన్లైన్ చేసున్న సదురు వ్యక్తుల పేర్లు ఆన్లైన్ నుండి తొలగించి మాకు న్యాయం చేసి సదురు వ్యక్తుల దౌర్జన్యాలు నుండి మాకు ప్రాణ హాని వుంది కావున సదురు వ్యక్తులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదే సమస్యపై గత మూడు నెలలుగా రెవిన్యూ కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగాము అయిన ఏఒక్క అధికారి మాసమస్యను పట్టించుకోని పరిష్కారం చూపలేదు కావున తమరు మామీద దయఉంచి మా భూ సమస్యను పరిష్కరించి మాకు న్యాయం చేయగలరని తహశీల్దారుకు వడ్ల పాండు వేడుకొన్నాడు.

# శ్రీ గాయత్రీ దేవిగా దర్శనమిచ్చిన శ్రీ కాళికామాత



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

**ఆళ్లగడ్డ,మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ విశ్వరూప నగర్ శ్రీ కాళికామాత దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలు ఆలయ కమిటీ అధ్యక్షుడు ప్రముఖ శిల్పి దురగడ్డ రవీంద్ర చారి, మహిళా కమిటీ అధ్యక్షురాలు దురగడ్డ అనురాధ, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా ఐదవరోజు సోమవారం ఉదయం సుప్రభాతం అభిషేకము అనంతరం ప్రధాన అర్చకులు చంద్రశేఖర ఆచారి అమ్మవారిని పట్టు వస్త్రాలు, ఆభరణాలు వివిధ రకాల పుష్పాల చేత ప్రత్యేకంగా అలంకరించారు ఈ సందరరేగా విన్న రామాచారి (జమ్మలమడుగు) ధర్మప త్ని వి.వీరభద్రమ్మ, ముత్తులూరు సురేష్ ఆచారి(ప్లే వుడ్) ధర్మపత్ని లక్ష్మీ ప్రసన్న, ముత్తు లూరు నరసింహ చారి (గోల్డ్) ధర్మపత్ని రాజేశ్వరి, ముత్తులూరు విగ్నేష్ ఆచారి ధర్మపత్ని నాగలక్ష్మి ఉభయ దారులుగా వ్యవహరించి అమ్మవారికి పూజలు నిర్వహించారు. శ్రీ గాయత్రి దేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలోఆలయకమిటీసభ్యులు,మహిళా కమిటీసభ్యులు,యువజనసంఘంసభ్యులు పాల్గొన్నారు.

# మద్యం షాపులకు దరఖాస్తు చేసుకోవాలి

**-సిఐ టాఖీ బాషా. ఎస్ ఐ ప్రవీణ్ కుమార్ నాయక్**

**దొర్నిపాడు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన మద్యం పాలసీలో భాగంగా కోయిలకుంట్ల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 11మద్యం షాపులకు దరఖాస్తు చేసుకోవాలని ఎక్సషేజ్ సి ఐ టాఖీ బాషా తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ కోయిలకుంట్ల -5.దొర్నిపాడు -1.సంజామల -4.ఉయ్యాలవాడ -1మద్యం షాపులకు ఈనెల 1వ తేదీ నుండి



సమావేశంలో మాట్లాడుతున్న సిఐ,ఎస్ఐలు

9వ తేదీ సాయంత్రం 5గంటల వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని దరఖాస్తుదారుడు 2లక్షలు డిపాజిట్ ఆన్లైన్ గాని డిడి ద్వారా చలానా చెల్లించి లాటరిలో పాల్గొనవచ్చని అయన తెలిపారు. లాటరిలో షాపు లైసెన్సు పొందిన వ్యక్తి 1/6లో భాగంగా 9లక్షల. 16వేలు చెలిస్తే లైసెన్సు ఇవ్వడం జరుగుతుందని ఒక్కో షాపు ధర 55లక్షలుగా నిర్ణయించడం జగిందని అప్లికేషన్ స్వీకరించిన తరువాత 11వ తేదీ ఉదయం 8గంటలకు కలెక్టర్ కాంప్లెక్స్ లో లాటరీ తీయడం జరుగుతుంది అని అయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సిఐ.టాఖీ బాషా. ఎస్ఐ ప్రవీణ్ కుమార్ నాయక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ద్వేషపూరిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

గుంతకల్ మైనారిటీ అబ్జర్వర్ గడ్డా ఫక్రుద్దీన్



గుంతకల్ మైనారిటీ అబ్జర్వర్ గడ్డా ఫక్రుద్దీన్

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** ఇటీవల ప్రవక్త మొహ్మద్ పై అవమానకరంగా వ్యాఖ్యలు చేసిన యతి నర్సింహానంద సరస్వతి పై వెంటనే చర్యలు తీసుకోవాలని గుంతకల్ మైనారిటీ అబ్జర్వర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గడ్డా ఫక్రుద్దీన్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన ఓ పత్రికా ప్రకటనలో మాట్లాడారు. ముస్లిం సమాజమంతా ప్రవక్తగా నమ్మే మొహ్మద్ పై ఆయన చేసిన వ్యాఖ్యలు ముస్లింల మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయని పేర్కొన్నారు. జాతీయ సమగ్రత, శాంతి, భద్రతలకు భంగం కలిగేలా వ్యాఖ్యలు చేసిన వివాదాస్పద పూజారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని సమాజానికి క్షమాపణలు చెప్పాలన్నారు.

# ఆదోని అభివృద్ధికి మరింత సహకారం కావాలి

**● స్వర్ణాంధ్ర విజన్ 2047 కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** వెనుకబడిన పశ్చిమ ప్రాంతమైన ఆదోనిని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకునేందుకు మరింత సహ కారం కావాలని ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి కోరారు. సోమవారం కర్నూలులోని కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆధ్వ ర్యంలో జరిగిన స్వర్ణాంధ్ర విజన్ 2047 కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదోని అభివృద్ధితోపాటు పలు అం శాలపై ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడారు. ఆదోని పట్టణంలో స్త్రీ, శిశు ఆసుపత్రిలో నెలకు దాదాపుగా 450 ప్రసవాలు జరుగుతున్న ట్లు తెలిపారు. అయితే ఆసుపత్రిలో సిబ్బంది కొరత వేదిస్తోందని పేర్కొన్నారు. అందుకు 10మందిదాకా నర్సింగ్ సిబ్బందిని నియమి ంచాలన్నారు. అదేవిధంగా కస్తూర్బా, జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయాలని తెలిపారు. వసతి గృహాల్లో ఉన్న విద్యార్థినులకు ఐరన్ ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్స్ అందజేయా లని సూచించారు. అలాగే కొన్ని పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత కూడా తీవ్రంగా ఉందని అందుకు విద్యా వాలంటీర్లను నియమించేలా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. టూరిజాన్ని దృష్టిలో ఉంచుకుని రణమండల శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి వెళ్లే రోడ్డు మార్గం నిర్మితమయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. ఆదోనిలో ఆటోనగర్ ఏర్పాటు చేయడంతోపాటు మార్కెట్ యార్డులో రైతులకు వెంటనే మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఆదోని మార్కెట్ యార్డులో వడ్డీల పేరుతో దోపిడీలకు పాల్పడుతున్న దళారులు నుంచి రైతులను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పార్థసారథి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యేలు డాక్టర్ బీవీ జయనాగేశ్వరరెడ్డి, బాలనాగిరెడ్డి, విరుపాక్షి, గౌరు చరితారెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం టెండర్లను సద్వినియోగం చేసుకోండి..



డోన్ ఎక్సైంజ్ సి.ఐ వరలక్ష్మి...

**డోన్ ,మేజర్ న్యూస్:** ఆసక్తి గల వారు మద్యం టెండర్లను సద్వినియోగం చేసుకోవాలని డోన్ ఎక్సైంజ్ సి.ఐ వరలక్ష్మి కోరారు.ఆమేరకు సోమవారం పట్టణంలోని ఎక్సైంజ్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ డోన్ పట్టణంలో 4,రూరల్ లో 2 ,బేతంచెర్ల పట్టణంలో 4 ,రూరల్ లో 3,ప్యాపిలి మండలంలో 3 చొప్పున దుకాణాలకు రెండు సంవత్సరాల కాల వ్యవధి కి టెండర్లు నిర్వహిస్తున్నామని ఆసక్తి గల వారు ఒక షాప్ కు 2 లక్షల దరఖాస్తు రుసుము తో టెండర్ లో పాల్గొనవలసి ఉంటుందని తెలిపారు. 9 వ తేదీ దరఖాస్తు కు చివరి తేదీ అని 11 వ తేదీన టెండర్లను లక్కీ డిప్ ద్వారా కేటాయిస్తామని తెలిపారు. టెండర్ లో దుకాణం దక్కించుకున్న వారు సంవత్సరానికి 65 లక్షల చొప్పున చెల్లించాల్సి ఉంటుందని సదురు మొత్తాన్ని 6 వాయిదాలలో చెల్లించుటకు వీలుంటుందని ఆమె తెలిపారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరిస్తాం : మంత్రి

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలని జిఓ 117 రద్దుపరిచి ఉన్నత పాఠశాలలో విలీనమైన 3,4,5తరగతులను ప్రాథమిక పాఠశాలలోనే కొనసాగించాలని అలాగే డీఈఓ పూల్‌లో ఉండే భాషా పండితులకు వెంటనే పదోన్నతలు కల్పించాలని కోరుతూ రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్ ప్రతినిధులు రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌కు వినతిపత్రం అందజేశారు. బోధనానుభవం ఉన్న ప్రధానోపాధ్యాయులతోనే జిల్లా విద్యాశాఖాధికారి, ఉప విద్యాశాఖాధికారుల పోస్టులను భర్తీ చేయాలని వారు మంత్రికి వివరించారు. ఈసందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని ఉపాధ్యాయ ఉలు తెలిపిన సమస్యలను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకుని వెళ్లి వాటిని పరిష్కరించడానికి సహకరిస్తామని ఏపీలో విద్యావ్యవస్థను బలోపేతం చేయడానికి లోకేష్ అహర్నిశలు కృషి చేస్తున్నారని దీని ద్వారా విద్యారంగంలో నెలకొన్న సమస్యలన్నీ త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్ అధికార ప్రతినిధి ముత్తోజు వీరబ్రహ్మం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షరీఫ్, సంఘ నేతలు అన్నెం శ్రీనివాసరెడ్డి, ప్రసాద్, నీలం వెంకటేశ్వర్లు, మాబుబాషా, మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.


న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

### ప్రజా సమస్యలు రీ ఓపెన్ కాకుండా

# నాణ్యమైన పరిష్కారం చూపండి : కలెక్టర్



**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ప్రజలు తమ సమస్యలను మళ్లీ మళ్లీ రీ ఓపెన్ చేయకుండా నాణ్యమైన పరిస్కారాన్ని చూపాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిషాకర వేదిక కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. సమస్యలు రీ ఓపెన్ కాకుండా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పత్తికొండ ఆర్డీవోకు సంబంధించి మూడు, డీఐజీకి సంబంధించి 3, కర్నూలు ఆర్డీవోకు సంబంధించి 1, సబ్ కలెక్టర్ ఆదోనికి సంబంధించి 1, ల్యాండ్ అండ్ సర్వేకు సంబంధించి 1, ఎస్‌డీపీఓకు సంబంధించి1, ఆలూరు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులకు సంబంధించి 1 రీ ఓపెన్ అయ్యాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. పీజీఆర్ఎస్‌కుఏ సంబంధించి వస్తున్న ఫిర్యాదులపై సీఎంఓ కార్యాలయం నుంచి విశ్లేషణ జరుగుతోందన్నారు. ఈ శాఖలో ఎక్కువ శాతం ఫిర్యాదులు వస్తున్నాయి, ఏ శాఖలో ఎక్కువ రీ ఓపెన్ అవుతున్నాయని లోతుగా విశ్లేషణ జరుగుతోందన్నారు. కావునా అధికారులు ఫిర్యాదుల పరిష్కారంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో కర్నూలు అర్బన్, ఆదోని రూరల్, దేవనకొండ, గోనెగండ్ల, కల్లూరు మండలాల్లో అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయని, ఆయా మండలాల తహసీల్దార్లు ఫిర్యాదుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జేసీ బి.నవ్య, డీఆర్వో చిరంజీవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా మాళమల్లేశ్వరస్వామికి కంకణధారణ

- ★ నెరణికి నుండి దేవరగట్టుకు తీసుకెళ్లిన స్వామి వారి ఉత్సవ విగ్రహాలు
- ★ దేవరగట్టు ఉత్సవాలు ప్రారంభం

**హొళగుంద, మేజర్‌న్యూస్:** హొళగుంద మండలం దేవరగట్టు మాళమల్లేశ్వరస్వామి వార్లకు సోమవారం కంకణధారణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.నెరణికి గ్రామంలో ఉన్న స్వామి వారి ఉత్సవ విగ్రహాలు,పల్లకికి భక్తులు విశేషంగా పూజలు చేశారు.బిరప్ప డోళ్ళను కొట్టుకుంటు గ్రామంలో సందడి చేశారు.అనంతరం కంచాబీర వంశానికి చెంది గొరవయ్యలు స్వామి వారి విగ్రహాలను,పల్లకిని దేవరగట్టు కొండలో ఉన్న దేవాలయానికి మోసుకెళ్ళారు.నియమ నిష్టతో ఉన్న భక్తులు,గ్రామానికి చెందిన వేదపండితుల ద్వారా మల్లేశ్వర,మాళమ్మ దేవికి కంకణధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు.దింతో దేవరగట్టు విజయదమి ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి.కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బంధోబస్తును నిర్వహించారు.నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట గ్రామానికి చెంది కమిటి సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.


బిరప్ప డోళ్ళుతో గ్రామంలో సందడి


స్వామి వారి విగ్రహాలను మోసుకెళ్తున్న దృశ్యం

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

### – కర్నూలు జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా వచ్చిన ఫిర్యాదులపై విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తామని కర్నూలు జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ అన్నారు. సోమవారం నగరంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో ఎస్పీ మాట్లాడారు. దివ్యాంగుల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. మొత్తం 132ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర చల్లా కళ్యాణి, లీగల్ అడ్వైజర్ మల్లికార్జునరావు, సీఐ శివశంకర్ పాల్గొన్నారు.


వినతులు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభం


క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోట్ల, కూటమి నాయకులు

**డోన్, మేజర్‌న్యూస్:** డోన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సోమవారం ఎమ్మెల్యే, టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చట్ట పరిధిలో ఫిర్యాదులను పరిష్కరిస్తాం

### – జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదు దారులు అందించిన ఫిర్యాదులను చట్ట పరిధిలో పరిష్కరించి వారికి న్యాయం చేస్తామని నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా అన్నారు. సోమవారం జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అక్కడికక్కడే పరిష్కారమయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో ఫిర్యాదు దారులు అందించే ఫిర్యాదులు పునఃరావృతం కాకుండా వారికి న్యాయం చేయాలన్నారు. సుదూర ప్రాంతాల నుండి జిల్లా పోలీసు కార్యాలయానికి రాలేని ఫిర్యాదుదారులు ప్రతి సోమవారం దగ్గరలోని పోలీసు స్టేషన్, సర్కిల్ ఆఫీస్, డీఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదులను అందించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు ఉన్నారు.


ఫిర్యాదులను అందుకుంటున్న జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

# వైభవంగా జరుగుతున్న దసరా ఉత్సవాలు



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** కల్లూరు మండలంలో దసరా ఉత్సవాలువైభవంగా జరుగుతున్నాయి.దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలో భాగంగా సోమవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారు కంచి కామాక్షి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిఇచ్చారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు కుంకుమార్చనలు హెూమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఆలయ కమిటీ అధ్యక్షులు చిలమకూరు రాజశేఖర్, ఉపాధ్యక్షులు గుంత రామలింగేశ్వరయ్య, కార్యదర్శి ఇటిక్యాల సత్యనారాయణ, కోశాధికారి ఇల్లూరి రంగనాయకులు, ఉప కార్యదర్శులు నిచ్చెన మెట్ల రవీంద్రుడు, రామకృష్ణ, కమిటీ సభ్యులు పొలిమేర రామకృష్ణ, ఈ ఇల్లూరి రామ్ మనోహర్, అభిమన్య కుమార్, సముద్రాల శ్రీనాథ్, కోటేశ్వరరావు, నూకల కృష్ణమూర్తి, కే సత్యనారాయణ,పాల్గొన్నారు.

# స్కందమాతగా దర్శనమిచ్చిన శ్రీ కామేశ్వరీ అమ్మవారు

**మహానంది, మేజర్‌న్యూస్:** మహానంది పుణ్యక్షేత్రంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా 5వ రోజున శ్రీ కామేశ్వరీ అమ్మవారు స్కంద మాత దుర్గా అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సోమవారం వేద పండితుల వేద మంత్రాలతో మూల విరాట్‌లైన శ్రీ కామేశ్వరీ సమేత మహానందీశ్వర స్వామివార్లకు విశేష ద్రవ్య అభిషేకార్చనలను నిర్వహించారు. అనంతరం ప్రత్యేక యాగశాలలో నేటి ఉభయ దాతలను కంకణదారులను చేసి విశేష పూజలు నిర్వహించారు. గణపతి, నవగ్రహ రుద్ర చండీహోమాలు నిర్వహించారు. సాయంకాలం అమ్మవారికి స్కంద మాతగా కొలువుదీర్చి వేద పండితులు రవిశంకర అవధాని, నాగేశ్వర శర్మ, శాంతారా భట్‌ల వేదమంత్రాలతో సహస్ర దీపాలంకరణ సేవలను నిర్వహించారు.


పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**గజవాహనంపై విహరించిన అమ్మవారు:**

దసరా నవ రాత్రులలో భాగంగా సోమవారం రాత్రి శ్రీ కామేశ్వరీ అమ్మవారిని స్కంద మాతగా అలంకరించి గజ వాహనంపై కొలువుదీర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేలాదిమంది భక్తుల ఓంకార నామ స్మరణల మధ్య అమ్మవారి గ్రామోత్సవం ఆలయ మాడా వీధులలో అత్యంత వైభవంగా నిర్వహించారు. సామూహిక కుంకుమార్చన పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు వేలా దిగా పాల్గొన్నారు.


స్కంద మాతగా దర్శనమిచ్చిన శ్రీ కామేశ్వరీ అమ్మవారు